రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- రామాయంపేట మండల సమావేశంలో సభ్యుల ఆవేదన

రామాయంపేట(మెదక్): అప్రకటిత విద్యుత్ కోతలతో విద్యుత్ శాఖ అధికారులు, రైతులను ఇబ్బంది పెట్టొద్దని మండల సమావేశంలో లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు ఆవేదన వ్యక్త చేశారు. శనివారం ఎంపీపీ భిక్షపతి అధ్యక్షతన రామాయంపేట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ పెంట్యానాయక్ మాట్లాడుతూ.. ఇకనుంచి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయశాఖ అధికారి రాజ్‌నారాయణ మాట్లాడుతూ.. రుణమాఫీ, ఫసల్‌బీమా, రైతుభరోసా విషయమై ఆదేశాలు రాగానే రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. మండల పరిధిలో సరిపోయేటన్ని ఎరువులు, విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయ


మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షపతి

అధికారి రాజ్‌నారాయణ పేర్కొన్నారు. చిన్న చిన్న వర్షాలకు రైతులు పంటలు వేయ్యొద్దని, భూమిలో సరైన తేమ లేకపోతే విత్తనాలు కుళ్లిపోతాయని ఆయన పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఏఈ కిరణ్ మాట్లాడుతూ.. నీటి ఎద్దడి నివారణకు స్పెషల్ డెవలప్‌కింద 14 అభివృద్ధి పనులు మంజూరు కాగా పది పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ వారంరోజుల్లో మిగతా పనులు పూర్తవుతాయని ఏఈ పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతీనెల ఒకటి, 11, 21 తేదీల్లో ట్యాంకులు శుభ్రపర్చాల్సి ఉంటుందని, పంచాయతీలు లీకేజీలు అరికట్టాలని సూచించారు. నీటి సరఫరా ట్యాంకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఈ వర్షాకాలంలో తాగు నీటిని వేడిచేసుకొని తాగాలని కిరణ్ సూచించారు. ఎంపీడీఓ సజీలుద్దీన్ మాట్లాడుతూ.. ఐదేళ్లలో మంజూరైన నిధులతో సభ్యులు మండలం అభివృద్ధికి కృషి చేశారన్నారు. సభ్యుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎంపీటీసీల పదవీకాలం త్వరలో పూర్తవుతుందని, ఇదే చివరి సమావేశమని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ.. తమ పదవీకాలంలో అధికారులు, సభ్యులు ఎంతో సహకరించాని, మండలం అభివృద్ధికి సభ్యుల సహకారంతో ముందుకెళ్లామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షురాలు స్రవంతి, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘బగలాముఖీ’ పౌర్ణమి పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుడు, బగలాముఖీ ఉపసాకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో హరిద్రార్చన, విశేష పూజలు, హోమం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భూదాత రమేశ్‌గుప్తా, హైకోర్టు


హోమం నిర్వహిస్తున్న పండితులు

న్యాయవాది శివకుమార్‌గౌడ్, ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక కుంకుమార్చన


అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని కన్యకాపరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రాజేశ్వర్, హన్మయ్య, నగేష్, కూన రాములుతో పాటు వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి

మెదక్ కలెక్టరేట్: ఆరునెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్నా బీసీ కులాల గణన చేపట్టకపోవడంతో పాటు సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేశారన్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని వాపోయారు. అలాగే జనాభా దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కేటా


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

యించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సేన జిల్లా కన్వీనర్ శేఖర్, నాయకులు గొడుగు నర్సింలు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు

మెదక్‌జోన్: అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పీకే బెనర్జీ జ్ఞాపకార్థం ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించినట్లు ఫుట్‌బాల్ అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ తెలిపారు. పోటీలో 11 నుంచి 16 సంవత్సరాలలోపు బాలికలతో పాటు 40 ఏళ్లు పైబడిన పురుషులు పాల్గొన్నారని చెప్పారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జిల్లా యువజన, క్రీడాధికారి నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలగా డబుల్ రోడ్డు నిర్మాణం

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తి నుంచి జిల్లా కేంద్రం మెదక్ వెళ్లే ప్రధాన రహదారిని రెండు లైన్లుగా మారుస్తామని నాయకులు ఇస్తున్న హామీలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతున్నాయి. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రచార సమయంలో అధికారంలోకి వస్తే డబుల్ రోడ్ నిర్మాణం చేపడతామని నాయకులు హామీ నివ్వడం, గెలిచాక హామీని మరిచిపోవడం పాలకులకు పరిపాటిగా మారింది. ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డులోనూ చాలాచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. అలాగే పలు ప్రాంతాల్లో వ్యవసాయదారులు నీటి సరఫరా కోసం బీటీ రోడ్డు తవ్వి పైప్‌లైన్‌లు వేసేందుకు తీసిన గుంతలను పూడ్చివేయక పోవడంతో ప్రమాదాలకు అవి కేంద్రబిందువుగా మారుతు


పైప్‌లైన్ కోసం ధ్వంసం చేసిన బీటీరోడ్డు

న్నాయి. రహదారిపై ప్రతినిత్యం మండల, జిల్లా స్థాయి అధికారులు వెళ్తున్నా.. ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేయించక పోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీల అభివృద్ధికి కృషి చేయాలి


శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ టీచర్లతో సీడీపీఓ, సూపర్‌వైజర్లు

- సీడీపీఓ హేమభార్గవి

నర్సాపూర్: శిక్షణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు తమ సెంటర్ల అభివృద్ధికి కృషి చేయాలని సీడీపీఓ హేమభార్గవి అన్నారు. నర్సాపూర్ ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్స్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పరిధిలో ఎంపిక చేసిన టీచర్లకు మొదటి విడతగా మూడు రోజుల నుంచి శిక్షణ ఇచ్చామని చెప్పారు. శిక్షణ పొందిన టీచర్లు అంగన్‌వాడీ కేంద్రాలు, పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ప్రాజెక్టు పరిధిలోని టీచర్లకు ఎనిమిది విడతల్లో శిక్షణ పూర్తి చేస్తామని అన్నారు.

కనులపండువగా ఏరువాక పౌర్ణమి


పెద్దశంకరంపేట(మెదక్): ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణ చేస్తున్న రైతులు


టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో అందంగా అలంకరించిన ఎద్దులతో గ్రామస్తులు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు శనివారం కనులపండువగా నిర్వహించారు. పెద్దశంకరంపేటతో పాటు రామోజిపల్లి, జూకల్, కోళాపల్లి, మక్తలక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో పండుగ సందర్భంగా ఆలయాల చుట్టూ అందంగా అలంకరించిన ఎద్దులతో ప్రదక్షిణలు చేయించారు.

బొడ్మట్‌పల్లిలో..

టేక్మాల్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో ఏరువాక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా పశువులను హనుమాన్ ఆలయం చుట్టూ ఎడ్లను ఊరేగించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ


స్కూల్ బ్యాగులతో విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తారాసింగ్ మాట్లాడుతూ.. గ్రామంలోని అంగన్‌వాడీ పిల్లలతో పాటు ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న అశోక్ గౌడ్‌ను అభినందించారు. విద్యార్థులను చదువు కోసం ప్రోత్సహించేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకాల్లో ఘర్షణ

- పలువురికి గాయాలు

శివ్వంపేట(నర్సాపూర్): బోరుబావి తవ్వకాల్లో తలెత్తిన గొడవలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని రెడ్యా తండా పంచాయతీలో చోటు చేసుకుంది. వెంక్యా తండాకు చెందిన కిషన్, లక్ష్మణ్, భాస్కర్ కుటుంబ సభ్యులు వారి పొలంలో శనివారం బోరుబావి తవ్వకం పనులు ప్రారంభించారు. రూప్‌సింగ్ తండాకు చెందిన టికరియా, బీమా కుటుంబ సభ్యులకు చెందిన బోరుబావి దగ్గరలో బోరు తవ్వకం చేస్తుడడంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయం తహసీల్దార్‌కు టికరియా, బీమాలు ఫిర్యాదు చేయడంతో బోరుబావి తవ్వకం పనులు నిలిపివేయించారు.దీంతో ఇరు వర్గాల వారు


దాడులు చేసుకుంటున్న ఇరువర్గాలు

కట్టెలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దాడిలో గాయపడిన టికరియా, సుగుణ, నవీన్, బీమాలతో పాటు పలువురిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం


చిన్నశంకరంపేటలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ దామోదర్

చిన్నశంకరంపేట(మెదక్): ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తిరిగి ప్రారంభించినట్లు చిన్నశంకరంపేట ఎంపీడీఓ దామోదర్ తెలిపారు. శనివారం చిన్నశంకరంపేట ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన పథకాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జీరో విద్యుత్, గ్యాస్ సబ్సిడీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ అధికారి అశోక్ పాలొ పాల్గొన్నారు.

ప్రతీనెల వైద్యపరీక్షలు చేయించుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): గర్భిణులు క్రమం తప్పకుండా ప్రతీ నెల వైద్యపరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని రాయిలాపూర్‌తండా అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నిర్వహిస్తున్న వైద్యపరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేశ్, ఏఎన్ఎం రిబ్‌క, అంగన్‌వాడీ టీచర్ కవిత తదితరులు పాల్గొన్నారు.


రాయిలాపూర్‌తండా అంగన్‌వాడీ కేంద్రంలో పరీక్షలు పరిశీలిస్తున్న మండల వైద్యాధికారి

తహసీల్దార్ లేకపోవడంపై జేసీ ఆగ్రహం


రెడ్డిపల్లి బైపాస్ వద్ద సేవాలాల్‌భవాని విగ్రహాలను పరిశీలిస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జేసీ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చేగుంట తహసీల్దార్ కార్యాలయానికి జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ సమయంలో చేగుంట తహసీల్దార్ గియాసున్నీసాబేగం అందుబాటులో లేరు. కార్యాలయంలో అధికారి లేకపోవడం క్రమశిక్షణ రాహిత్యమే అని అన్నారు. అనంతరం రెడ్డిపల్లి బైపాస్ వద్ద సేవాలాల్ భవానీ అమ్మవారి విగ్రహాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, సర్వేయర్ రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నర్సాపూర్: ప్రజాపాలన కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎంపీడీఓ మధులత చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నుంచి ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ పథకాలు మంజూరు కోసం కొత్త దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అలాగే గతంలో అధికారులకు అందజేసిన దరఖాస్తుల్లో ఏమైనా సవరణల కోసం సైతం దరఖాస్తులను తమ కార్యాలయంలో అందజేయవచ్చని చెప్పారు.

క్లుప్తంగా

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి


మృతిచెందిన పాడిగేదె

శివ్వంపేట(నర్సాపూర్): విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు మంద నర్సింలు పాడిగేదెలతో జీవనోపాధి పొందుతున్నాడు. శనివారం మేతకోసం పాడిగేదెలను తీసుకెళ్లగా గ్రామ శివారులో ఉన్న సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై పాడిగేదె అక్కడికక్కడే మృతివాత పడింది. ఈ సంఘటనలో రైతు మంద నర్సింలు గేదెను విద్యుత్ షాక్ నుంచి రక్షించేందుకు ప్ర యత్నించగా.. అతనికి కూడా విద్యుత్ షాక్ తగలడంతో తోటి రైతులు రక్షించారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదం చోటు చేసుకోవడంతో పాంబండ సబ్‌స్టేషన్‌కు పలువురు రైతులు పో న్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని కోరితే నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన ఓబీసీ నాయకులు


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

నర్సాపూర్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో శనివారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్‌డీఓ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం కిషన్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లగా.. తనకే శాలువా కప్పి అభినందించారని రమేశ్‌గౌడ్ చెప్పారు. ఆయన వెంట పలువురు ఓబీసీ నాయకులు ఉన్నారు.

యూనిఫాంల పంపిణీ


విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ బుచ్చానాయక్

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బతుకమ్మతండా ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బుచ్చానాయక్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు యునిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాల మరమ్మతు పనులు త్వరగా చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్రవంతి, ఏపీఎం సంగమేశ్వర్, ఐకేపీ మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత, సీసీ లాల్య, తండావాసులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటల పరిశీలన


మక్కరాజీపేటలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ

చేగుంట(తూప్రాన్): మండలంలోని మక్కరాజీపేట గ్రామంలో శనివారం మొక్కజొన్న పంటలను ఏడీఏ వసంత సుగుణ పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటకు ప్రస్తుతం కత్తెర తెగులు సోకుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. కత్తెర తెగులు నివారణ కోసం క్లోరంత్రనిలీప్రోల్ లేదా ఇమామెక్టిన్‌బెంజోయేట్ ద్రవణాలను మోతాదులో పిచికారీ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఏఈఓ మాధవి, రైతులు పాల్గొన్నారు.

అంబులెన్స్ బోల్తా

చిన్నశంకరంపేట(మెదక్): కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్తున్న అంబులెన్స్ నార్సింగి మండలం జప్తిశివనూర్ జాతీయ రహదారిపై శనివారం బోల్తాపడింది. ఈ ఘటనలో కామారెడ్డికి చెందిన లక్ష్మీనారాయణ, రవి, ప్రభాకర్, అశ్విని తీవ్రంగా గాయపడగా రామాయంపేట ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కామారెడ్డికి తరలించారు.

సంక్షిప్త వార్తలు

◆ మాజీ ఎంఈఓ లక్ష్మారెడ్డి మృతి



రామాయంపేట(మెదక్): రామాయంపేట మండల మాజీ విద్యాశాఖ అధికారి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతిపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

◆ సమాచారం ఇవ్వండి

చిన్నశంకరంపేట(మెదక్): గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన వ్యక్తి(45) అచూకి తెలిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ నారాయణగౌడ్ కోరారు. శుక్రవారం రాత్రి చిన్నశంకరంపేట మండలంలోని ఎస్.కొండాపూర్ శివారులోని ఏడిప్పల్ వద్ద మెదక్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఎవరైన గుర్తుపట్టితే ఎస్‌ఐ చిన్నశంకరంపేట–8712657937, సీఐ రామాయంపేట 8712657933 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

◆ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన నార్సింగి మండలం నర్సంపల్లిలో చోటు చేసుకుంది. నార్సింగి ఎస్‌ఐ అహ్మద్ మోహినొద్దీన్ కథనం మేరకు... నర్సంపల్లి గ్రామానికి చెందిన పైతిరి అంజయ్య(45) ఈ నెల 5న నార్సింగి నుంచి నర్సంపల్లి వెళ్తుండగా సబ్‌స్టేషన్ సమీపంలో ట్రాక్టర్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఎస్‌ఐ తెలిపారు.
మండలంలోని కాస్లాపూర్‌కు చెందిన గణేష్ ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నడిపి మృతికి కారణమయ్యాడని బంధువులు, గ్రామస్తులు నార్సింగి రోడ్డుపై ఆందోళనకు దిగగా పోలీసులు సముదాయించారు. చట్టపరిధిలో బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఎస్‌ఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

◆ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు

మనోహరాబాద్(తూప్రాన్): పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని కాళ్లకల్ గ్రామ శివారులోని దత్తాత్రేయ దేవాలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు, మల్లేశ్, శ్యాం యాదవ్, అరుణ్, నర్సింగరావు, సుదర్శన్, డీఎన్ రాజు, సుధాకర్, శ్రీశైలం తదితరులున్నారు.

◆ మొక్కులు తీర్చుకున్న బీజేపీ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): మెదక్ బీజేపీ ఎంపీగా రఘునందన్‌రావు గెలుపొందడంతో మండలంలోని పలువురు బీజేపీ నాయకులు శనివారం మొక్కులు తీర్చుకున్నారు. తునికి గ్రామానికి చెందిన మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కుమార్, లక్ష్మణ్, సతీష్ కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. దీంతో పాటు వెంకట్రావ్‌పేట బూత్ అధ్యక్షుడు శ్రీశైలం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

◆ లారీ, ఆటో ఢీ.. ఒకరి పరిస్థితి విషమం

హవేలిఘనపూర్(మెదక్): మండలంలోని శాలిపేట గేట్‌వద్ద శనివారం ఆటో, లారీ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఐదుగురు గాయపడ్డారు. మెదక్ వైపునుంచి బోధన్ వైపు వెళ్తున్న లారీకి ఎదురుగా అతి వేగంగా ఆటో వస్తుండగా, గమనించిన లారీ డ్రైవర్ దానిని తప్పించబోగా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఐదుగురు ప్రయాణికులకు గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డవారి వివరాలు తెలియలేదు. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

◆ యువకుడి అదృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): యువకుడు అదృమైన సంఘటన మండల పరిధిలోని గోమారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యువకుడు మహ్మద్ జాకీర్ ఉద్యోగం చేయకుండా తిరుగుతుండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో ఈ నెల 20న ఇంటి నుంచి వెళ్లిన జాకీర్ రాత్రి వరకు తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతని కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా అచూకీ లభించలేదు. శనివారం యువకుడి తండ్రి మహ్మద్ షఫీ ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.


మహ్మద్ జాకీర్

◆ ట్రాక్టర్ దగ్ధం

హవేలిఘనపూర్(మెదక్): మండల కేంద్రం శివారులో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనలో ఒక ట్రాక్టర్ దగ్ధమైంది. మండలంలోని స్కూల్ తండాకు చెందిన మోహన్ తన వ్యవసాయ పొలందున్నాక పక్కనే నిలిపాడు. ఈ క్రమంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ట్రాక్టర్ దగ్ధమైంది. మంటలను ఆర్పడానికి ప్రయత్నించినా సాధ్యపడలేదు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైంది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

◆ ఎన్నికల కమిటీ ఎన్నిక

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ కోసం ఎన్నికల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ కాలపరిమితి ముగిసినందున జిల్లాలోని మండలాల నుంచి కమిటీ సభ్యులు సమావేశమై నూతన కమిటీ కోసం చర్చించారు. ఈ ఎన్నికల కమిటీ సభ్యులుగా గంట సంపత్, ప్రభాకర్, పాల్, సంతోష్, చార్లెస్, హనోక్, శాంతికుమార్ పాల్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో పాస్టర్స్ మోసెస్ న్యూటన్, తిమోతి, వినయ్ కుమార్, జీవరత్నం, భూషణం పాల్గొన్నారు.